




# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 10 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


## బ్లూ రెవల్యూషన్

మత్స్యకారులకు ఆర్థిక చేయూత

నేడు మంత్రి హరీష్‌రావు చొరవతో గుర్తింపు కార్డులు

52 వేల చేప పిల్లలను సిద్ధిపేట చింతల్ చెరువులో విడుదల చేయనున్న మంత్రులు

3లో

## భక్తితో స్మరిస్తే స్వామి సాక్షాత్కారం

కుర్తివాడలో స్వయంభూగా వెలిసిన ప్రసన్నాంజనేయ స్వామి

అప మృత్యువును హరించే దక్షిణముఖుడు

శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు

పాపన్నపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః మెదక్ పట్టణానికి 18 కి.మీ.ల దూరంలో పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామ శివారులో మెదక్-బోడ్మట్‌పల్లి రహదారి పక్కన స్వయంభుగా వెలిసిన స్వామి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి. కోరిన కోరికలు తీర్చే ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం సుమారు 300 సంవత్సరాల కంటే క్రితమే వెలిసిన క్షేత్రం. స్వామి వారు గొప్ప శక్తిమంతునిగా పేరుపొందారు. ఈ స్వామిని మిగతా 8లో..



### సబ్బండ వర్గాల సంక్షేమానికి

## బిఆర్ఎస్ పెద్దపీట

బిసిబంధు పథకం నిరంతర ప్రక్రియ

అర్హులైన వారందరికీ పథకం వర్తింపు

287 మంది లబ్ధిదారులకు బిసిబంధు చెక్కుల పంపిణీ

మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః సబ్బండ వర్గాల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున దుబ్బాక పట్టణంలోని సాయిబాలాజీ గార్డెన్‌లో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా శర్మతో కలిసి దుబ్బాక నియోజకవర్గానికి సంబంధించిన 287 లబ్ధిదారులకు బిసిబంధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు చేయూతనందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బిసిబంధు పథకాన్ని ప్రవేశపెట్టి లక్ష రూపాయలను అందించడం గొప్ప విషయమన్నారు. బిసిబంధు పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి బిసిబంధు వర్తిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, అందరినీ ఆదుకోవాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. నేడు దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, కేంద్ర ప్రభుత్వం వరిధాన్యాన్ని కొనకున్నా రైతాంగాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వం పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిందన్నారు. బిసిబంధు పథకం ప్రవేశపెడితే కొంతమంది ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకొని అవహేళన చేస్తున్నారని, వారికి పేద ప్రజల సంక్షేమం పట్టదన్నారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు ఎంతోమంది చెప్తారని, ప్రజలెవరూ వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో మరోమారు మిగతా 2లో..




## బాధిత కుటుంబానికి పివిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం అందజేత



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః బాధిత కుటుంబాలకు టిపిసిసి ఉపాధ్యక్షులు డా. పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క బాలవెంకన్న అన్నారు. శనివారం దుబ్బాక మండలం హసన్‌మీరాపూర్, దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ గ్రామాలకు చెందిన పంజా చంద్రయ్య, కంతి గంగయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు పివిఆర్ ట్రస్టు ద్వార పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు 50 కి లోల బియ్యం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఇక్కడి ప్రజలను ఆదుకునేందుకు ఆయన ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గున్నాల సాయికృష్ణ, సంజీవరెడ్డి, బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిబంధు పథకం పక్కదారి పడుతుంది

**-తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కని అశోక్‌బాబు**



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసిబంధు దుబ్బాక నియోజకవర్గంలో పక్కదారి పడుతుందని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు క్కని అశోక్ బాబు విమర్శించారు. తొగుట మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాటాల్డుతూ అధికార పార్టీ నాయకులకే ఈ పథకం వర్తింపజేశారని, అర్హులకు కాకుండా అధికార పార్టీ కార్యకర్తలే ఈ పథకం అందించి అసలైన పేద ప్రజలను పక్కన పెట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి లబిదారులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగరి నర్సింలు, నియోజకవర్గ అధ్యక్షులు చిక్కుడు బాలమల్లు, కోఆపరేటివ్ డైరెక్టర్ ఎన్నం మహిపాల్‌రెడ్డి, మల్లేశం గౌడ్, నర్సింలు, దామోదర్, అఖిల్, అన్సార్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే బిసిలకు తగిన ప్రాధాన్యత



కొండపాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పాలనలో బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాలుగా బిసి కులాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం రాయవరంలో శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం బిసిల నినాదం ఎత్తుకుంటున్నారని, ఇది సరైనది కాదన్నారు. బిసిలలో అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత తెలంగాణ ప్రభుత్వంలోనే దక్కిందన్నారు. రాయవరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడిన బిసి సంఘం నాయ కుడు నారాయణను ఆయన పరామర్శించారు. అదేవిధంగా ప్రభు త్వం బిసి బంధు ద్వారా బిసి వర్గానికి ఆర్థిక అభివృద్ధికి దోహదపడు తుందన్నారు. బిసిబంధు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారందరికీ బిసిబంధు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమానికి

# బిఆర్ఎస్ పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

సీఎం కేసీఆర్ సారథ్యంలో గులాబీ జెండా ఎగురవేయడం తథ్యమన్నారు అనంతరం అక్బర్‌పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామ గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు, రఘోత్తంపల్లి గ్రామంలో మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని ఎంపి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఆయా మండలాల





జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన బీజేపి నాయకులు

అక్బర్‌పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామ సర్పంచ్ పుట్లగారి శంకర్ తోపాటు మరో పది మంది బీజేపి కార్యకర్తలు బీజేపి పార్టీకి రాజీనామా చేసి ఎంపి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని, ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసారని ఉమ్మడి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆకుల రాములు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పెంబర్తి భాస్కర్, దుబ్బాక నగర పంచాయతీ అధ్యక్షులు ర్యాకం రవిందర్, దుబ్బాక మండల అధ్యక్షులు రాగుల శంకర్ గౌడ్‌లు అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంకుశత్వ పాలనకు నిరసనగా జగన్‌మోహన్‌రెడ్డి కక్ష్య సాధింపు



చర్యలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏపిలో జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. నారా చంద్రబాబునాయుడు 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా ఎదిగారని, నిత్యం ప్రజల బాగు కోరుతూ ప్రజల మధ్యలో ఉండి ప్రజా సేవ చేసిన వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదు చేయకుండా అరెస్ట్ చేయడం ప్రభుత్వ ఉన్మాద రాక్షస పాలనకు నిదర్శనమన్నారు. తప్పు చేసి గతంలో 16 నెలలు జైలు జీవితంగడిపిన జగన్‌మోహన్‌రెడ్డికి రాఒబయే రోజుల్లో శాశ్వతంగా జైలు జీవితం గడపడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో ఈనెల 11న గురుపూజ మహోత్సవం

### హాజరుకానున్న మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎంపి ప్రభాకర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన గురుపూజ దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్రవహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డులో గురుపూజ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లాలోని 120 ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులతోపాటు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు పాల్గొంటారని, వారందరికీ ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు హాజరవుతారని, జిల్లాలోని ప్రతి ప్రైవేటు పాఠశాల నుండి



ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రవి పాల్గొన్నారు.

# బ్లూ రెవల్యూషన్




## మత్స్యకారులకు ఆర్థిక చేయూత

**-నేడు మంత్రి హరీష్‌రావు చొరవతో గుర్తింపు కార్డులు**

**-52 వేల చేప పిల్లలను సిద్దిపేట చింతల్ చెరువులో విడుదల చేయనున్న మంత్రులు**

సీఎం కేసీఆర్ మత్స్యకారులకు ఆర్థిక చేయూతనందించేందుకు బ్లూ రెవల్యూషన్ తీసుకువచ్చారు. సిద్దిపేట జిల్లాలో 329 సొసైటీలు, 24 వేల మంది సభ్యులుండగా నేడు 7200 మందికి గుర్తింపు కార్డులు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సిద్దిపేట జిల్లాలో మత్స్యకారుల గుర్తింపు కార్డులతో కొత్త కార్యక్రమానికి నాంది పలుకనుంది.



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు ఆత్మగౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ ఆర్థిక చేయూతనందిస్తూ తొలిసారిగా గుర్తింపు కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది. రాష్ట్ర అవసరాల కోసం చేపలు దిగుమతి స్థాయి నుండి నేడు చేపలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నీటితో కళకళలాడగా నూతన రిజర్వాయర్ల నిర్మాణం, చెరువులను ప్రాజెక్టులకు అనుసంధానించడం వల్ల చేపల పెంపకం పెరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం ఉచితంగా వదిలి, తిరిగి వాటిని అమ్ముకునేందుకు గంగపుత్ర, ముదిరాజ్ సోదరులకు అవకాశం కల్పించింది. గడిచిన ఏడు సంవత్సరాలలో 17 కోట్ల 43 లక్షల చేప పిల్లలను 1643 సాగునీటి చెరువులు, కుంటల్లో వదిలారు. మరో 52 వేల చేప పిల్లలను చింతల్ చెరువులో నేడు మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్ యాదవ్ వదలనున్నారు.



## గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక

**రాష్ట్రానికే ఆదర్శంగా సిద్దిపేట ఫంక్షన్ హాల్**

**నేడు ప్రారంభించనున్న మంత్రులు**



సిద్దిపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః రాష్ట్రంలోనే మోడల్‌గా నిర్మించిన గౌడ శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీకగా నిలువనుంది. మంత్రి హరీష్‌రావు కృషితో రూ. 6 కోట్లతో సకల సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్‌ను తలపించేలా అధునాతన హంగులతో రాష్ట్రంలోనే తొలి ఫంక్షన్ హాల్‌ను నేడు మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, ఎమ్మెల్యే వివేక్ గౌడ్ తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. ఎంతో ప్రమాదకరమైన వృత్తి గీతా కార్మికుల వృత్తి. అలాంటి వృత్తిలో కష్టనష్టాలను ఓర్చుకుంటూ వృత్తినే పరమావధిగా భావించి నేడు గ్రామగ్రామాన గౌడన్నలు ఉపాధిని పొందుతున్నారు. గౌడన్నలకు ఆర్థిక చేయూతనందించేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన రేణుకా ఎల్లమ్మ ఆలయ సమీపంలో అధునాతన హంగులతో ఫంక్షన్ హాల్‌ను నిర్మించి గౌడ కులస్తుల్లో ఆత్మగౌరవాన్ని నింపింది ప్రభుత్వం. ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణంతో గౌడన్నలకు ఆర్థిక చేయూత అందనుంది.

## సామాజిక పరివర్తన యాత్రను జయప్రదం చేయండి

**సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు**



దుబ్బాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ పరిధిలో పది రోజుల పాటు నిర్వహించే సామాజిక పరివర్తన యాత్రను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టు, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు కోరారు. సమాజంలో 85 శాతం ఉన్న జనాభాలో రాజ్యాంగ హక్కులు అధికారాలు, బాధ్యతలను యువతను సామాజిక చైతన్యం చేయడం కోసమే ఈ పరివర్తన యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యము, రాజ్యాంగం అంటే ఎన్నికలు ఒకటే కాదని, అధికారులు, రకరకాల ప్రభుత్వ విభాగ అధికారుల పనితీరు, ప్రజల భాగస్వామ్యం, జీవన విధానం తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 ఏండ్లు గడుస్తున్నా మనలో విద్య లేకపోవడం వల్ల చైతన్యం లేక మనకున్న అవకాశాలను మనమే తెలుసుకోలేక పోతున్నామన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాలను నేటికీ పీడిత వర్గాల ప్రజలు ఆచరిస్తున్నారని, నేటికీ మహిళలకు సరైన హక్కులు , అధికారాలు లేవని, ఇంకా మూఢనమ్మకాల్లోనే మనం మగ్గుతున్నామన్నారు. విద్యలేక, సరైన ఉపాధి లేక, నివసించడానికి ఇల్లు లేక అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వారిని చైతన్యం చేయడమే ఈ యాత్ర ఉద్దేశ్యమన్నారు. ప్రజా సంఘాల మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యావంతులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పరివర్తన యాత్ర సెప్టెంబర్ 10 ఆదివారం నుండి సెప్టెంబర్ 19 వరకు కొనసాగుతుందన్నారు.



## సిద్దిపేట బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి**

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః సిద్దిపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సిద్దిపేట నుండి బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఖరారు చేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. సిద్దిపేట ప్రజల ఆశీస్సులతో ఈసారి తాను సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం నుండి బీజేపి శ్రేణులు భారీగా హైదరాబాద్ తరలి వెళ్లారు. పార్టీ కార్యాలయం వద్ద బీజేపి శ్రేణులు శ్రీకాంత్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ భారీగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు నర్సింహారెడ్డి, కుమారస్వామి, పర్శరాములు, శ్రీనివాస్‌రెడ్డి, బుగ్గ రాజు, జిల్లా నాయకులు నరేష్, తిరుపతిరావు, రమేష్ గౌడ్, గోనె మార్కండేయులు, శివకుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రం, యాదవరావు, ప్రవీణ్, అనిల్, పద్మ, లక్ష్మి, లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు ఎల్ఓసి అందించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మిద్దె ప్రతాప్‌కు ఇటీవల మెదడుకు సంబంధించిన ఆపరేషన్ జరగగా, ప్రతాప్‌ది అత్యంత పేద కుటుంబం కావడంతో ఆయన కుటుంబానికి సహాయం అందించాలని మండల యువజన నాయకులు బండారు రమేష్ గౌడ్ మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ. 2.60 లక్షల ఎల్ఓసి లెటర్‌ను మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి పథకాలు నిరుపేదలకు వరం లాంటివని, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుటుంబ సభ్యులు ఎంపి ప్రభాకర్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బండారు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘన నివాళి

## మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి



గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ ప్రజాకవి కాళోజీ నారాయణ రావుఉకు మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి ఘన నివాళి అర్పించారు. కోళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజాకవి అని, ఉద్యమ సమయంలో వారి కవితలు ప్రజల్లోకి వెళ్లాయని, తద్వారా తెలంగాణ ఉద్యమం మరింత బలోపేతం అయిందని, వారిని తెలంగాణ సమాజం మరువవదన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకీయుద్దీన్, మున్సిపల్ కమీషనర్ విద్యాధర్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బబ్బూరి రంజిత గౌడ్, తలకొక్కుల భాగ్యలక్ష్మి, దుర్గా ప్రసాద్, పంబాల అర్చన, శివకుమార్, బొగ్గు చందు, బాలమణి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తొగుట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లింగంను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సర్పంచ్ సిరినేని గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కుంభం రఘోత్తంరెడ్డి, మంగ నర్సింలు, మాధవరెడ్డిగారి చంద్రారెడ్డిలు పోలీస్ స్టేషన్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధుల తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఎస్ఐని సన్మానించిన వారిలో ఏఎంసి డైరెక్టర్ మడ్యాల కిరణ్‌కుమార్‌రెడ్డి, చిప్ప నర్సింలు, యువజన నాయకులు కోల శ్రీనివాస్ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో కాళోజీ జయంతి ఉత్సవాలు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ భాష, యాసలోని మాధుర్యాన్ని తన రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాళోజీ అని ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పెద్దిరాజు పేర్కొన్నారు. మూడు దశల తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో తన మాట, రచనల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించడమే కాకుండా తెలంగాణ అస్తిత్వానికి రూపకల్పన చేసిన మహానుభావుడని ఆయన కొనియా డారు. ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం మనందరం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.



# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## క్రీడలతో మానసిక శారీరక వికాసం

## ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుందని, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ధారుఢ్యంతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యంతోపాటు స్నేహ సంబంధాలను పెంపొదిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్‌లు గ్రామాలకు మండల కేంద్రాలకే పరిమితం కాకుండా విస్తరించడం వల్ల మట్టిలో





మాణిక్యాల్లాంటి క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. పోటీల్లో గెలిచిన వారు పొంగిపోకుండా, ఓడిన వారు కుంగి పోకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి మంచి పేరు సంపాదించాలన్నారు. అనంతరం జగదేవ్‌పూర్ వార్డు సభ్యులు మచ్చ గణేష్ జన్మదినం సందర్భంగా ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వార్డు సభ్యులు గణేష్‌కు శాలువాతో సత్కరించి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు బుద్ధ మహేందర్, కొంపల్లి కరుణాకర్, వార్డు సభ్యుల మండల ఫోరం అధ్యక్షులు బుద్ధ చిన్న సత్యం, కొంపల్లి మహేష్, గణేష్, నాయకులు వెంకట్‌రెడ్డి, బాల్‌రాజు, హరి ప్రసాద్‌రెడ్డి, బాల్‌నర్సయ్య, బాలకృష్ణ, అలీమ్ పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

## వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి

## కాన్గల్ గ్రామంలో ఇద్దరికి బిసిబంధు పంపిణీ



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః సంపద పెంచడం, ప్రజలకు పంచడం సీఎం కేసీఆర్ ధ్యేయమని, అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని తొగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కాన్గల్ గ్రామానికి చెందిన నిమ్మ రాజుస్వామి, కమ్మరి వెంకటచారిలకు దుబ్బాకలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంజూరైన బిసిబంధును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కులవృత్తులకు ఎంతో ప్రధాన్యత ఉందని, 60 ఏళ్ల సమైక్యాంధ్ర పాలనలో కులవృత్తుల వారికి పాలకులు ఆదుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో నేడు బిసిబంధు కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలు అమలు చేయడం లేదని, కాంగ్రెస్ బీజేపి నాయకులు మాత్రం ఇక్కడ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. బిసిబంధు రాని వారు ఆందోళన పడవద్దని, ఇది నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోవర్ధన్, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# వినూత్నంగా నిరసన తెలిపిన సమగ్రశిక్ష ఉద్యోగులు

## సీఎం చిత్రపటం వద్ద భజన కార్యక్రమం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలుగా తాము పని చేస్తున్నా విస్మరిస్తుందని తొమ్మిది రోజుల నుండి నిరసన తెలపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం వినూత్నంగా నిరసన తెలిపారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి భజన కార్యక్రమాలు, పూజలు చేసి మమ్మల్ని కరుణించి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ పిఆర్‌టియు సిద్దిపేట జిల్లా నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్షలో గత 15 సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, వీరిని విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈనెల 11 వరకు తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించకపోతే 11వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు.

# ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి అమూల్య



కొండపాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అమూల్య కోసం మంత్రి హరీష్‌రావు సూచన మేరకు దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్, మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆసుపత్రి డైరెక్టర్ జయలతతో మాట్లాడి అమూల్యకు అత్యాధునిక వైద్యం అందించడం కోసం మాట్లాడారు. ఇందుకు వెంటనే స్పందించిన ఆసుపత్రి డైరెక్టర్ జయలత మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు అమూల్యకు మెరుగైన వైద్యం అందించడం కోసం పూర్తి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందుకు అనుభవజ్ఞులైన వైద్యులతో అమూల్యకు వైద్యం అందిస్తామని ఆమె తెలిపారు.

## చేర్యాలలో లఘుచిత్రం షూటింగ్



చేర్యాల, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః 'మద్యం మత్తులో యువత చిత్తు' అనే లఘు చిత్రాన్ని చేర్యాల పోలీస్ వారి ఆధ్వర్యంలో చిత్ర నిర్మాత ఓరుగంటి బొట్టుశంకర్ సహకారంతో సిద్దిపేట మూవీస్ యూట్యూబర్ ఛానల్ ద్వారా చిత్రీకరిస్తున్న మద్యం మత్తులో యువత చిత్తు అనే లఘు చిత్ర షూటింగ్‌ను శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రారంభించారు. ఈ చిత్రంలోఓ మైనర్లు వాహనం నడపడం, త్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, మద్యం, గంజాయి మత్తులో యువత చిత్తయి తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని కోరుతూ యువత సన్మార్గంలో నడవాలనే సదుద్దేశ్యంతో ఈ సినిమా చిత్రీకరిస్తున్నట్లు దర్శక నిర్మాతలు పేఒర్కన్నారు. ఈ షూటింగ్‌కు సహకరించిన చేర్యాల పోలీసులకు టీమ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాతగా ఓరగుంటి బొట్టుశంకర్, డైరెక్టర్‌గా లింగంపల్లి నవీన్, నటీ నట్లుగా అందె అశోక్, అంబటి అంజయ్య గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, దర్శనం రాహుల్, ఎండి. అక్బర్ పాషా, సుజాత, సింగపాక మనోజ్, తీగుల్ల రాకేష్, అందె కిరణ్, కెమెరామెన్‌లుగా కందుకూరి సాత్విక్, వల్లూరి విజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### టియూడబ్ల్యూజే మహాసభకు

## జర్నలిస్టులు తరలి రావాలి

### టియుడబ్ల్యూజే జిల్లా ప్రచార కార్యదర్శి డి. కృష్ణ



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః టియుడబ్ల్యూజే (ఐజేయు) సిద్దిపేట జిల్లా మహాసభ ఈనెల 10న సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజేఏ జిల్లా ప్రచార కార్యదర్శి డి. కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించే మహాసభకు మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అలాగే ఆత్మీయ అతిథులుగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి, టియుడబ్ల్యూజే యూనియన్ జాతీయ నాయకులు కె. శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ కవి, రచయిత డా. నందిని సిద్ధారెడ్డి, యూని యన్ రాష్ట్ర నాయకులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి, రఘోత్తంరెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పి ఛైర్మన్‌ర ఓజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, సిపి శ్వేతతోపాటు పలువురు హాజరవుతారని, కావున జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## యువతకు స్ఫూర్తి కాళోజీ



చేర్యాల, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః తన రచనల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచి ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తి కాళోజీ నారాయణరావు అని కాళోజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆరుట్ల కిషన్, ఆరుట్ల లింగం అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా చేర్యాల మండల పరిధిలోని కడవేర్గు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజీ సమాజానికి చేసిన సేవలు ఎనలేనివని, యువతకు ఆయన రచనలు ఎంతగానో స్ఫూర్తిదాయకమన్నారు. కాళోజీ నారాయణరావు 1914 సెప్టెంబర్ 9న రంగారావు రాఘవమ్మలకు జన్మించారని, ఆయన జన్మదినాన్ని తెలంగాణ తెలుగు భాష దినోత్సవంగా జరుపుకోవడం ఆయన సేవలను కొనియాడడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాళోజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి రూ.75 కోట్లు మంజూరు

### -నిధుల మంజూరు హర్షనీయం

### -ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గంలో వివిధ రకాల అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో నూతన కుల సంఘాల భవనాలు, పంచాయతీ భవనాలు, నూతన మహిళా సంఘాలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, అప్రోచ్ రోడ్లు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణం తోపాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు సీఎం కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు కృషితో గజ్వేల్ నియోజకవర్గానికి రూ. 75 కోట్ల నిధులు మంజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ నిధుల ద్వారా పెండింగ్ పనుల కోసం రూ. 18.77 కోట్లు, గజ్వేల్ రూరల్, మున్సిపల్ అభివృద్ధికి రూ. 9.1 కోట్లు, జగదేవ్‌పూర్‌కు రూ. 32 లక్షలు, కొండపాక మండలానికి రూ. 1.16 కోట్లు, తూప్రాన్ రూరల్, తూప్రాన్ పట్టణ, మనోహరాబాద్ మండలాలకు రూ. 1.70 కోట్లు, వర్గల్, ములుగు, మర్కుక్ మండలాలకు రూ. 4.58 కోట్లు కేటాయించడం జరిగింద న్నారు. వీటితోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామపం చాయతీల రూపురేఖలు మార్చడానికి, కుల సంఘాల భవనాలు, పాఠశాలల నిర్మాణలతోపాటు తదితరాలకు రూ. 56.23 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటన్నిం టికీ ప్రభుత్వం నుండి ప్రొసీడింగ్ కాపీలు సైతం అందాయని, నిత్యం గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో గజ్వేల్ పట్టణం ఇప్పటికే ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చెందిందని, చుట్టూ బైపాస్ రోడ్డు, రైలు మార్గం, రోడ్డు విస్తరణలు, నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుతోపాటు విద్యాలయాల ఏర్పాటు ద్వారా గజ్వేల్ పట్టణం పూర్తిగా అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. తాజాగా మంజూరైన నిధుల ద్వారా మరింత అభివృద్ధి జరగనుందన్నారు.

## గజ్వేల్ బీజేపి అభ్యర్థిగా పూదరి నందన్‌గౌడ్ దరఖాస్తు



గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః దగాపడ్డ తెలంగాణ పాలనను పారద్రోలడానికి, ఇన్నేండ్లు దోపిడీకి గురైన గజ్వేల్ నియోజకవర్గాన్ని రక్షించడానికి, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గ రూపురేఖలు మార్చడానికి గజ్వేల్‌కు విముక్తి కల్పించడానికి గజ్వేల్ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని బీజేపి సీనియర్ నాయకులు పూదరి నందన్ గౌడ్ కోరారు. శనివారం రోజున హైదరాబాద్‌లోని బీజేపి కార్యాలయంలో గజ్వేల్ బీజేపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అభ్యర్థిత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులను మోసం చేసిన ఈ సర్కార్‌ను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని, తనకు ఒక్క అవకాశం ఇస్తే యువ శక్తి సత్తా చూపుతానని, యువతకు ఉపాధి అనే బలమైన లక్ష్యంతో నియోజకవర్గ సమూల మార్పుకై ముందుకు సాగుతానన్నారు. గజ్వేల్ రూపురేఖలు మార్చడానికి ముందుకు వస్తున్నానని, రాష్ట్రంలో సాగుతున్న అవినీతి, అరాచక పాలన అంతమొందించడానికి గజ్వేల్ నియోజకవర్గం నాంది కావాలని, తను భారీ మెజార్టీతో గెలిచి కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్తానని నందన్ గౌడ్ పేర్కొన్నారు.

## రాజీయే రాజమార్గము

### జాతీయ లోక్ అదాలత్‌లో 931 కేసుల పరిష్కారం




గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉంటూ సమయం వృథా అవుతున్నటువంటి కేసుల్లో రాజీయే రాజమార్గమని మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. ప్రియాంక తెలిపారు. శనివారం గజ్వేల్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులతోపాటు అన్ని కేసులు కలిపి మొత్తంగా 931 కేసులు పరిష్కారం చూపడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు కేసుల్లో రాజీయే రాజమార్గమని, చిన్నచిన్న సమస్యలతో కక్ష్యలు పెంచుకుంటున్నారని, ఇలాంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని, లోక్ అదాలత్ ఎంతో ప్రయోజనకరమన్నారు. లోక్ అదాలత్‌లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని వారు తెలిపారు. క్షణికావేశంలో చేసిన తప్పులు అనవసరంగా భవిష్యత్తును పాడు చేస్తాయని, అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్నచిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చున్నారు. పోలీస్, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయన్నారు. లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబిలక్ ప్రాసిక్యూటర్ శంకర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసక్యూటర్ విజయ సుధ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ ఆశయాలను కొనసాగిద్దాం

గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః కాళోజీ జయంతి సందర్భంగా టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ మాట్లాడుతూ బతుకంతా తెలంగాణకు ఇచ్చిన మహనీయుడు కాళోజీ అని, కాళోజీ రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం అని, తెలంగాణ జీవిత చలన శీలి, నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి అని కొనియాడారు. అన్నపు రాశులు ఒకచోట, ఆకలి చావులు ఒకచోట అంటూ బడుగు, బలహీన వర్గాలకు బాసటగా భూస్వామ్య విధానాన్ని తిరస్కరించిన ప్రజావాది అన్నారు. దోపిడీ చేసే ప్రాంతేతరులను తరుముదామని ప్రజలను చైతన్యపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, పూర్వ అధ్యక్షులు రాంచంద్రం, వర్గల్ మండల అధ్యక్షులు పర్వతం నర్సయ్య, గజ్వేల్, దౌల్తాబాద్ మండల ప్రదాన కార్యదర్శులు పర్వతం నర్సయ్య, మాచపురం యాదయ్య, జిల్లా కౌన్సిలర్లు పంబాల




ఎల్లయ్య, మల్లయ్య, వేముల మల్లేశం, మల్కగల్ల భాస్కర్ పాల్గొన్నారు.

# దుబ్బాక అభివృద్ధే నా లక్ష్యం

### వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

### మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని పలు పార్టీలకు చెందిన మహిళలు, కార్యకర్తలు దుబ్బాక మున్సిపల్ మహిళా నాయకురాలు కామోజీ అనురాధ ఆధ్వర్యంలో మెదక్ ఎంపి, దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వంద మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.





వీరికి ఎంపి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో దుబ్బాక మరింత అభివృద్ధి చెందుతుందని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎంగారి స్వప్న, లొంక లచ్చవ్వ, దేవుని లలిత, కొత్త కిషన్‌రెడ్డి, భూమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్తీక్, ఎల్లం, శరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్

### దుబ్బాక ఎస్ఐ గంగరాజు



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః వరుసగా దేవాలయాల్లో హుండీ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను చాకచక్యంగా పట్టుకున్నట్లు దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపారు. శనివారం ఎస్ఐ విలేకర్లతో మాట్లాడుతూ వారం రోజుల క్రితం దుబ్బాక పట్టణంలోని శ్రీ బాలాజీ దేవాలయంతోపాటు మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేటలోని ఎల్లమ్మ దేవాలయం, హనుమాన్ దేవాలయంలో హుండీలను ఇద్దరు దొంగలు దొంగిలించారు. దీంతో ఆలయాల్లో రికార్డ్ అయిన సిసి ఫుటేజ్ ఆధారంగా ఐడి పార్టీ కానిస్టేబుల్ రాంజీ, సాయికృష్ణ, రాజిరెడ్డితో కూడిన ప్రత్యేక బృందం నిఘా ఉంచి చాకచక్యంగా నిందితులను శనివారం ఉదయం పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో దుబ్బాక మండలం శిలాజీనగర్ గ్రామానికి చెందిన మహేందర్, గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన మరోక జివేనిలుగా గుర్తించినట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి చేతిలో డబ్బు లేక దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారని, వారిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దొంగలను పట్టుకున్న ప్రత్యేక బృందాన్ని సిఐ మున్నూరు కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన కుక్కల పెద్దులు (44) అనే వ్యక్తి శనివారం సాయంత్రం జగదేవ్‌పూర్ కూరగాయల సంతకు వచ్చి కూరగాయలు తీసుకొని తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పుష్ప, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అర్హులందరికీ డబుల్ ఇండ్లు ఇవ్వాలి

### ఖాళీ స్థలం ఉన్న వారికి 5 లక్షలు ఆర్థిక సాయం అందించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గజ్వేల్ గట్టణంలో అందని ద్రాక్షలా మారిందని సిద్దిపేట జిల్లా సిఐటియు అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. గజ్వేల్ మండలంలో మూడు దఫాలుగా సర్వే నిర్వహించిన లబ్ధిదారుల ఎంపికల్లో అవకతవకలు జరిగాయని, అనర్హుల పేర్లు జాబితాలో ఎక్కించడం జరిగిందన్నారు. దీంతో గత 20, 30 సంవత్సరాలుగా స్థానికంగా కిరాయి ఉంటున్న కార్మికులు, ఆటో డ్రైవర్లు ఇతరులకు జాబితాలో చోటు లభించలేదన్నారు. 1550 మందిని ఎంపిక చేసి వారిలో 1100 మంది డ్రా తీసినప్పటికీ ఎక్కువ మంది సొంతిల్లు ఉన్నవారు, భూములు కలిగిన వారికి మాత్రమే లబ్ధి చేకూరిందన్నారు. స్థానికంగా కనీసం గుర్తింపు కార్డు లేని వారికి, చినపోయిన వారి పేర్లు కూడా జాబితాలో వచ్చాయంటే సర్వే ఏ విధంగా చేశారో తెలుస్తుందన్నారు. సుమారు 400 మందికి పైగా అనర్హుల జాబితా ఉందని, వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.




డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సాధన కోసం సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాలో పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ సాధన సమితి నాయకులు నర్సింలు, పద్మ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ అందజేత



దౌల్తాబాద్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః సీఎంఆర్ఎఫ్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ నాయకులు పంజాస్వామి అన్నారు. గ్రామానికి చెందిన మరికంటి రవికి మంజూరైన రూ. 25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు పంజా స్వామి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా నిలుస్తూ వారికి చేదోడువాదోడుగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాశం యేసు, కొత్త నర్సింలు, గొల్లపల్లి రాజు, దాసరి స్వామి, మద్ది యాదగిరి, గొల్లపల్లి నర్సింలు, పంజ రాజమల్లు, బుల్లి లచ్చయ్య, జనగామ కనకారెడ్డి, మహంకాళి అంజయ్య, దాసరి సత్తయ్య, పోకల సుధాకర్, పంజ దశరథం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మె

### సిఐటియు ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల

దుబ్బాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ డిమాండ్ చేశారు. దుబ్బాక మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు ఈనెల 11 నుండి నిర్వహించనున్న అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె పోస్టర్‌ను అంగన్‌వాడి ఉద్యోగులతో కలిసి వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలేనని, గత 48 ఏండ్లుగా ఐసిడిఎస్‌లో పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. అయినప్పటికీ వీరికి ప్రభుత్వం కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పెన్షన్ కూడా అందించలేదన్నారు. పక్కన రాష్ట్రాల్లో అంగన్‌వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి, కర్ణాటక రాష్ట్రంలో సుప్రీం కోర్టు ఆదేశానుసారం గ్రాట్యుటీ చెల్లిస్తున్నారని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల డిమాండ్‌లు నెరవేర్చాలని, లేనిపక్షంలో ఈనెల 11వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తారని, ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె




డిమాండ్‌ల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నాగరాణి, పద్మ, విజయ, పుష్ప, భూలక్ష్మి, బవసరాణి, రమ, చంద్రకళ, మంజుల, కవిత, అంజమ్మ, వసంత, విజయ, రాణి, జ్యోతి, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి బిడ్డ నాగరాజుకు డాక్టరేట్

## కష్టపడి చదివినందుకు ఉన్నత పురస్కారం

సిద్దిపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః కష్టపడి చదివితే ఎంతటి లక్ష్యాన్నైనా సమున్నతంగా చేరుకోవచ్చని నిరూపించాడు పట్టణంలోని 15వ వార్డు ఇమాంబాద్‌కు చెందిన పయ్యావుల నాగరాజు. సాధారణ కుటుంబంలో పుట్టిన నాగరాజుకు చదువంటే అమితమైన ఇష్టం. చిన్నప్పటి నుండి ప్రతి అంశంలో తనదైన శైలిలో పట్టును సాధించిన పయ్యావుల నాగరాజుకు ప్రభుత్వ పాలనా శాస్త్రంలో చేసిన పరిశోధనకు గాను ఎంతో ఘన చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీచే డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు. ఇమాంబాద్‌కు చెందిన పయ్యావుల ఎల్లయ్య లచ్చవ్వల ద్వితీయ కుమారుడైన నాగరాజు స్థానికంగానే ప్రైమరీ విద్య, సమీపంలో ఉన్న రామంచలో హైస్కూల్ విద్యాభ్యాసం, సిద్దిపేటలో ఇంటర్, డిగ్రీ, బిఈడి, ఎంఈడిలను పూర్తి చేశాడు. పిజి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసిన అనంతరం 'ఏ రోల్ ఆఫ్ మున్సిపాలిటీ ఇన్ అర్బన్ డెవలప్‌మెంట్ కేస్ స్టడీ ఇన్ మెదక్ డిస్ట్రిక్ట్' (మెదక్ జిల్లా మున్సిపాలిటీ పాలనా విధానం) అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ బి. అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి గ్రంథాన్ని సమర్పించినందకు గాను ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి పురస్కారాన్ని ప్రకటించింది. మెదక్ మున్సిపాలిటీ వ్యవస్థపై పరిశోదన చేసి ప్రతి అంశాన్ని క్రోఢీకరించి పరిశోధన పుస్తకాన్ని సవివరంగా అందజేసినందుకు గాను ఈ పురస్కారం లభించింది. ప్రస్తుతం నాగరాజు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఫ్యాకల్టీగా పని చేస్తున్నా డు. రోజూ తమ కళ్ల ముందు కనిపించే నాగరాజు ఎంతో కష్టపడి గౌరవ డాక్టరేట్ సాధించినందుకు గాను మిత్రులు, వార్డు ప్రజలు అభినందనల వర్షాన్ని కురిపించారు.













## కళాశాల దారిలో నిలిచిన మురుగు నీరు

### -దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

### -పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః దౌల్తాబాద్ గ్రామపంచాయతీ అధికారుల అలసత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల పట్ల శాపంగా మారింది. గ్రామంలో మురుగునీటి కాలువలు లేకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వస్తున్నా గ్రామపంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి కూతవేటు దూరంలో మురుగునీరు రోడ్ల పైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని, అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం పట్ల అధికారులు కనీసం చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన చెత్తాచెదారం దర్శనమిస్తూ డ్రైనేజీల్లో మురుగునీరు స్తంభించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరుతుంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## బస్తీ దవాఖానా ఏర్పాటు హర్షనీయం: కౌన్సిలర్ రామప్ప



సంగారెడ్డి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః అడిగిన వెంటనే స్పందించి ప్రజల కోసం బస్తీ దవాఖానా ఏర్పాటుకు కృషి చేసిన చింతా ప్రభాకర్‌కు, మంత్రి హరీష్‌రావుకు వార్డు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపున్నట్లు కౌన్సిలర్ రామప్ప పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 31, 32 వార్డుల ప్రజల కోసం బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు అక్కడికక్కడే సత్వర వైద్యం అందాలన్న సంకల్పంతో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. చింతా ప్రభాకర్ వంటి నాయకుడు దొరకడం మా అదృష్టమని, అడిగిన వెంటనే మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



## పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

### నెల రోజులుగా వృథా అవుతున్న నీరు

### పట్టించుకోని అధికారులు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నెల రోజులుగా నీరు వృథా అవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లకేజీ ఏర్పడి నెల రోజులు గడుస్తున్నా అధికారులు పైప్‌లైన్ మరమ్మత్తుకు చర్యలు తీసుకోకపోవడంతో మిషన్ భగీరథ నీరు ప్రతి రోజు వృథాగా పోతుంది. ఈ విషయాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. పైపుల నుండి లీకైన నీరు తిరిగి అదే పైప్‌లోకి వెళ్లడంతో కలుషితంగా మారి ప్రజలు అనారోగాల బారిన పడే అవకాశం ఉందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టిన నీరు వృథాకాకుండా అరికట్టాలని కోరుతున్నారు.



## చంద్రబాబునాయుడు అరెస్ట్ జగన్‌మోహన్ ఉన్మాదానికి పరాకాష్ట

### టిడిపి దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల రమేష్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః రెండు తెలుగు రాష్ట్రాలను ఒంటి చేత్తో అభివృద్ధి పథంలో నడిపించిన మహానాయకుడు, మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయకుడును అరెస్ట్ చేసి ఆయనపై అవినీతి మచ్చ వేయడం జగన్‌మోహన్ ప్రభుత్వ ఉన్మాదానికి పరాకాష్టగా నిలుస్తుందని టిడిపి దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల రమేష్ అన్నారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ సంబంధం లేని విషయంలో అక్రమ కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేని చంద్రబాబును అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఇదొక ఉద్దేశపూర్వకంగా చేసిన అరెస్ట్‌గా తాము భావిస్తున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌లో అక్రమం జరిగిందని తల, తోక లేని కేసులు పెట్టి జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. అక్రమ అరెస్ట్‌పై ప్రజాగ్రహాన్ని, నిరసనను ఎదుర్కొనడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ రోజు హౌజ్ అరెస్ట్‌లతో నాయకుల్ని, కార్యకర్తలను హౌజ్ అరెస్ట్ చేయాలని చూస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి అతనిపై ఉన్న కేసులకు ఏదోరోజు పర్మినెంట్‌గా జైలుకు వెళ్తారన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

మిరుదొడ్డి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక సెప్టెంబర్ 10న ఆదివారం రోజున సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ ఓల్డ్ మిగ్ హైదరాబాద్‌లో మధ్యాహ్నం 2:30 గంటలకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. భైరయ్య తెలిపారు. ఎంపిక పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వారై 2008 జనవరి 02 తర్వాత జన్మించిన వారై ఉండాలని, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్‌లతో ఆధార్‌కార్డు జిరాక్స్, బోనఫైడ్ తీసుకురావాలని తెలిపారు. ఇక్కడ ఎంపిక చేయబడిన జిల్లా జట్టు సెప్టెంబర్ నెలాఖరులో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించే 42వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టు పాల్గొనడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 94407 03038 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పి.వి. రమణ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

పాపన్నపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః పాపన్నపేట మండల పరిధిలోని కొడపాక గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న బేగరి ఊశయ్య శనివారం ఉదయం ఇంటి వద్ద కిందపడి మృతి చెందాడు. ఈ విషయమై స్థానిక నాయకులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణ సాయం కింద రూ. 10 వేలు సర్పంచ్ సంగప్ప ద్వారా మృతుని భార్య సుజాతకు అందజేశారు. అలాగే గ్రామపంచాయతీ తరుపున రూ. 10 వేలు అందించారు. ఇదే గ్రామానికి చెందిన గుండారం రవి జీవనోపాధి కోసం గుమ్మడిదలకు వెళ్లగా అక్కడ వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్లి పొలం గట్టుపై నుండి జారిపడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వీరి కుటుంబానికి కూడా తక్షణ సాయం కింద రూ. 10 వేలు సరపచ్ ద్వారా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు.

## కొమురవెల్లి అంజయ్య కవితకు ప్రథమ బహుమతి



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః 'చందమామ అందిన రోజు' అనే అంశంపై కవితాగానం వాట్సప్ సమూహం వారు నిర్వహించిన కవితల పోటీలో సిద్దిపేటకు చెందిన కొమురవెల్లి అంజయ్య కవిత ప్రథమ బహుమతికి ఎంపికైనట్లు సమూహ నిర్వాహకులు వీరా గుడిపల్లి, లలిత కృష్ణలు ప్రకటించారు. ప్రథమ బహుమతి పొందిన అంజయ్యకు రూ. 1500 నగదు బహుమతి అందించనున్నట్లు వారు తెలిపారు. తన కవితను ప్రథమ బహుమతిగా ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతకు , సమూహ నిర్వాహకులకు కొమురవెల్లి అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి కెమెరాలు ప్రారంభించిన సిఐ రాజశేఖర్‌రెడ్డి

### దాత సిఐ రఘువీర్‌రెడ్డిని అభినందించిన గ్రామస్తులు



పాపన్నపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామ శివారులోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం అదే గ్రామానికి చెందిన దాత ఈర్ల రఘువీర్‌రెడ్డి (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్) సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను మెదక్ సిఐ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. దాత రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పలుమార్లు ఆలయ హుండీ దోపిడీకి గురైనందున అదేవిధంగా ఆలయ పరిసరాలతోపాటు ఆలయ భద్రత కూడా ముఖ్యమే అని గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం సిఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఆలయంలోనే కాకుండా ప్రతి గ్రామం సిసి కెమెరాల నిఘాలో ఉన్నట్లయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండే ఆస్కారం ఉంటుందన్నారు. రఘువీర్‌రెడ్డి సహకారం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నాగమ్మోల్ల కిషన్‌రెడ్డి సిఐ రాజశేఖర్‌రెడ్డికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ స్రవంతి, శ్రీనివాస్, ఎంపిటిసి రమేష్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తితో స్మరిస్తే స్వామి సాక్షాత్కారం

మొదటి పేజీ తరువాయి..

భక్తితో స్మరిస్తే ప్రసన్నులవుతారని నానుడి. కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా దర్శించిన వెంటనే భూత, ప్రేత, పిశాచ, పీడలు దూరం అవుతాయని, అనారోగ్యం సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు కూడా దూరమవుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ స్వామి వారు దక్షిణ ముఖుడై కనిపిస్తారు. దక్షిణముఖ హనుమంతుడు అపమృత్యువుని హరిస్తాడని ప్రతీతి. ప్రతి సంవత్సరం ఇక్కడ శ్రావణమాసంలో నిరంతర శివనామ తాళ సప్తాహ, సింధూర పూజలు, అభిషేకాలు, అర్చనలు చేయడం జరుగుతుంది. అంతేకాక కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి నాడు, వైశాఖమాసంలో ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రావణమాసంలో నిరంతర శివనామ తాళ సప్తాహ ఇక్కడ ప్రత్యేకం. ఏడు రోజుల పాటు వీణానాదం, తాళాలతో అవిశ్రాంత శివనామ పారాయణం చేస్తారు. చివరి రోజున మండలం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుండి అనేక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులవుతారు. గ్రామస్తులు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. శని, సోమ, మంగళవారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కుర్తివాడతోపాటు దౌలాపూర్, యూసుఫ్‌పేట, ఆరెపల్లి, మిన్పూర్, పాపన్నపేట, కొత్తపల్లి, రామతీర్థం, మల్లంపేట, అబ్లాపూర్, నార్సింగి సహా అనేక గ్రామాల నుండి అనేక సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తారు. వ్రతాలు , పూజలు, పుట్టు వెంట్రుకలు వంటి మొక్కులు చెల్లించుకుంటారు. గ్రామస్తులు, దాతల సహకారంతో భక్తుల సౌకర్యార్థం ఇక్కడ పెద్ద హాల్ నిర్మించడం జరిగింది. దాంతోపాటు చుట్టూ ప్రహారీ, నిరంతర పర్యవేక్షణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**-ఆలయ చరిత్ర...** సుమారు 300 సంవత్సరాల క్రితం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఇక్కడ స్వయంభుగా వెలిశారని గ్రామస్తులు చెబుతున్నారు. కుర్తివాడ గ్రామంలో మొట్టమొదటగా వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయం ఈ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం. ఇక్కడి పూర్వం కుర్తివాడ గ్రామం ఉండేదని, అనేక సంవత్సరాలు ఇక్కడే ఉంటూ స్వామి వారికి పూజలు చేసేదని, కాలక్రమేణా వ్యవసాయ పనులు, పంట పొలాలకు దూరం దృష్ట్యా గ్రామం ప్రస్తుతం కుర్తివాడ శివారులో ఉన్న పాటిగడ్డకు మారడం జరిగింది. అక్కడ కూడా ఇదే ప్రసన్నాంజనేయ స్వామిని ప్రతిష్టించుకొని పూజలు చేసేవారు. తర్వాత మంజీరా ప్రవాహం వలన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడం వల్ల ప్రస్తుతం ఉన్న చిన్న చిరునామాకు గ్రామం షిఫ్ట్ అయింది. అంటే గ్రామంలో మొదటగా స్వయంభు వెలిసింది మెదక్ - బోడ్మట్‌పల్లి రోడ్డు పక్కనే ఉన్న



ఆలయం అన్నమాట. ఇక్కడి స్వామి గొప్ప శక్తిమంతుడిగా పేరొందాడు. పూర్వం మెదక్ - బోడ్మట్‌పల్లి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా అప్పటి ఇంజనీర్ ఆలయ గర్భగుడి మీద నుంచే రోడ్డు వేయాలని మార్కు వేయగా అదే రాత్రి స్వామి వారు అతడి కలలోకి వచ్చి రోడ్డు నిర్మాణపు దిశ మార్చకపోతే ఇబ్బందులపాలవుతారని సూచించారని, అయినా వినకుండా సదరు ఇంజనీరు పని జరిపే క్రమంలో సాయంత్రం పనులు ముగించుకొని మెదక్ వైపు వెళ్తుండగా తాను తీసుకువెళ్తున్న ఒక పెద్ద నగదు సంచి పడిపోగా ఇంజనీర్‌కు స్వామి వారు గుర్తుకు వచ్చి తన డబ్బులు దొరకాలని స్వామివారిని మనసులో వేడుకోగా కాసేపటికి ఓ గొర్రెల కాపరి ఆ నగదు సంచిని ఇంజనీర్‌కు అప్పజెప్పడంతో ఆ ఇంజనీర్ సంతోషపడి వెంటనేస్వామి వారి వెళ్లి దండం పెట్టుకొని రోడ్డు నిర్మాణ దిశను మార్చుకున్నాడని, అందుకే మిన్పూర్ సబ్‌స్టేషన్ దగ్గర మూలమలుపు దీనికి నిలువెత్తు సాక్ష్యంగా చెబుతున్నారు గ్రామస్తులు.

-భక్తితో స్మరిస్తే ప్రసన్నులవుతారు

-అర్చకులు రమేష్‌శర్మ, బసవ లింగప్ప స్వామి

దక్షిణ ముఖుడైన స్వామి వారిని భక్తితో స్మరిస్తే ప్రసన్నులవుతారని, కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా దర్శించిన వెంటనే పాపాలు తొలగి పుణ్యం కలుగుతుంది.



## బీజేపి గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌కు అవకాశం ఇవ్వాలి

### దరఖాస్తు అందించిన గజ్వేల్ బీజేపి నేత బండారు మహేష్

గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ బీజేపి నాయకులు బండారు మహేష్ దరఖాస్తు అందించారు. నీళ్లు, నిధులు, నియామకాల మీద సుమారు 1400 మంది విద్యార్థుల ఆత్మబలి దానాలు చేసకుంటే తెలంగాణ ఏర్పడితే కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కేవలం ఒకే కుటుంబంపాలైందన్నారు. సీఎం కేసీఆర్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, గజ్వేల్ ప్రజలు రెండు సార్లు అధికారం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేస్తే ఏనాడూ గజ్వేల్ పట్టణ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈటెల రాజేందర్ గజ్వేల్‌లో కేసీఆర్‌పై పోటీ చేస్తా అని ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో గజ్వేల్ ప్రజలకు కొండంత ధైర్యం వచ్చిందని, తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా గజ్వేల్ ప్రజలకు పట్టిన పీడ పోయేరోజు వస్తుందన్నారు. ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్‌కు తెలంగాణలో సరైన ధీటైన వ్యక్తి ఈటెల రాజేందర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, పంజాల అశోక్ గౌడ్, మన్నె శశిధర్‌రెడ్డి, కోదండం శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, అశోక్, సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం

### జాతీయ లోక్ అదాలత్‌లో 338 కేసుల పరిష్కారం

### హుస్నాబాద్ సివిల్ జడ్జి శివ రంజని




హుస్నాబాద్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ః పలు కేసులను కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోకుండా రాజీ పడడమే రాజమార్గమని హుస్నాబాబాద్ సివిల్ జడ్జి శివరంజని అన్నారు. పట్టణంలోని న్యాయస్థానంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శివరంజని మాట్లాడుతూ ఒక్కరోజులోనే వీలైనన్ని సివిల్ కేసులు పరిష్కరించాలనే ఉద్దేశంతో అత్యున్నత న్యాయస్థానం లోక్ అదాలత్‌లను నిర్వహిస్తోందన్నారు. రాజీ పడదగిన కేసులలో కక్షిదారులు సులభంగా, వేగవంతంగా పరిషకరించుకొని వ్యయప్రయాసలు తగ్గించుకోవడానికి లోక్ అదాలత్ చక్కటి వేదిక అని పేర్కొన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పుల వల్ల కోర్టుల చుట్టూ తిరుగుతుంటే వాటి ప్రభావం కుటుంబం, పిల్లలపై పడి వారి భవిష్యత్తు గందరగోళంగా మారే అవకాశం ఉందని, కావున రాజీపడదగిన కేసుల్లోని వారు రాజీపడి తమ కేసులు పూర్తి చేసుకోవాలన్నారు. నేడు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 338 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిత్తారి రవిందర్, పి.పి. నాగరాజు, ఏ.పి.పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.